క్లుప్తంగా

బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఎల్లారెడ్డి నియోజక వర్గంలోని మండలాల అధ్యక్షులు పేర్కొన్నారు. తాడ్వాయి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నియోజక వర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో జహీరాబాద్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయాలన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని ఒంటర్‌పల్లిలో శుక్రవారం సీసీ రోడ్డు పనులను జెడ్పీటీసీ శ్రీలత ప్రారంభించారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆదేశాల మేరకు జెడ్పీ నిధులతో సీసీ రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. 41 జీపీల్లోనూ జెడ్పీ నిధులతో అభివృద్ధి పనులు చేస్తామన్నారు. మాజీ సర్పంచ్ రాజయ్య, సంతోష్‌రెడ్డి, రాంరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సతీష్‌గౌడ్, సింగిల్ విండో చైర్మన్ దేవేందర్‌రెడ్డి, సాయిలు, రాజిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, సంగారెడ్డి, యాదిరెడ్డి, నర్సారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంఘాలను బలోపేతం చేయాలి



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : గ్రామ సంఘాలను బలోపేతం చేయాలని ఏపీఎం రాజిరెడ్డి సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వీవోఏల సమావేశం నిర్వహించారు. బ్యాంక్ లింకేజీ రుణాలు సకాలంలో చెల్లించాలని, గ్రామ సంఘాల సమావేశం ప్రతి నెలా నిర్వహించాలన్నారు. స్త్రీనిధి రుణాలను కూడా సంఘాలకు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు అబ్బ లింగం, ఆంజనేయులు, నరేందర్ రెడ్డి, కృష్ణాంజలి, సౌజన్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

శబరిమాత ఆశ్రమంలో పల్లకీ సేవ



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని శబరిమాత ఆశ్రమంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శబరిమాత ప్రతిమ, దివ్యసమాధి, పాదుకలను పువ్వులతో అలంకరించారు. అనంతరం పల్లకీసేవ నిర్వహించారు. అన్నదానం చేశారు.

సీఆర్పీలకు పేస్కేల్ అమలు చేయాలి



కామారెడ్డి రూరల్ : కామారెడ్డి జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని శుక్రవారం కామారెడ్డిలో మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగులకు రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు పే స్కేలు అమలు చేయాలని కోరారు. గతంలో సమ్మె చేసినప్పుడు తమకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని ఆయనకు గుర్తు చేశారు. దీనిపై షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రభుత్వానికి సమస్యను విన్నవిస్తామన్నారు. సీఆర్పీల జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, సంఘ ప్రతినిధులు రాములు, చిరంజీవి, శ్రీనివాస్, సూర్యపాల్, సంజీవులు, వేణు ఉన్నారు.

సమగ్రశిక్ష ఉద్యోగులకు..

కామారెడ్డి టౌన్ : విద్యాశాఖలో విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు పేస్కేల్‌ను అమలు చేయాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. గతంలో సమ్మె చేసిన కాలంలో తమకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని గుర్తు చేశారు. ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి సమస్యను విన్నవించి న్యాయం చేస్తామని షబ్బీర్ అలీ ఉద్యోగులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు రాములు, చిరంజీవి, శ్రీనివాస్, సూర్యపాల్, సంజీవులు, వేణు, కాశీదాస్, మహమూద్, లింగం, సాయి రెడ్డి, నరసింహులు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా

- కల్యాణలక్ష్మి నిరుపేదలకు వరం
- ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి



భిక్కనూరులో కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కేవీఆర్



జిల్లా కేంద్రంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి

భిక్కనూరు : కామారెడ్డి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. కల్యాణలక్ష్మి పథకంతో నిరుపేదలైన యువతుల కుటుంబాలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. శుక్రవారం భిక్కనూరు మండల కేంద్రంలో 22 మంది లబ్ధిదారులకు ఆయన కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానన్నారు. ఎన్నికల సమయంలోనే పార్టీల గురించి మాట్లాడాలని ఎన్నికల తర్వాత కేవలం అభివృద్ధి గురించే మాట్లాడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి టౌన్ : కామారెడ్డి పట్టణం, మండలానికి చెందిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి చెక్కులను అందజేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీకాంత్, శ్రీనివాస్, నరేందర్, ప్రవీన్, నాయకులు సురేష్, విపుల్ ఉన్నారు. అవార్డ్ టీచర్స్ అసోసియేషన్(ఆట) కామారెడ్డి జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్ ను కామారెడ్డి ఎమ్మెల్యే కే. వెంకటరమణరెడ్డి చేతుల మీదుగా శుక్రవారం క్యాంప్ ఆఫీస్‌లో ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు మనోహర్, ప్రధాన కార్యదర్శి బాల్ రెడ్డి, కోశాధికారి హరిప్రసాద్, ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్, రామ్మోహన్, కార్యవర్గ సభ్యులు రాములు, దేవేందర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

మాచారెడ్డి : మండలంలోని గజ్యానాయక్ తండా చౌరస్తాలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి కల్యాణ లక్ష్మీ షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 46 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్వేత, వైస్ ఎంపీపీ నర్సింహారెడ్డి,అధికారులు ఉన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ప్రత్యేకాధికారులు

గాంధారి(ఎల్లారెడ్డి) : గాంధారి జీపీ ప్రత్యేకాధికారిగా తహసీల్దార్ జానకి శుక్రవారం బాధ్యతలు స్వీకరించినట్లు కార్యదర్శి నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవ్ పాల్గొన్నారు.

పిట్లం(జుక్కల్): మండలంలోని మద్దెలచెరువు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా మండల విద్యాధికారి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అజ్మీర, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధరామేశ్వరనగర్‌లో..

భిక్కనూరు : మండలంలోని సిద్ధరామేశ్వరనగర్ గ్రామానికి ప్రభుత్వం నియమించిన ప్రత్యేకాధికారి డాక్టర్ దేవేందర్‌ను మాజీ సర్పంచ్ జనగామ శ్రీనివాస్ స్వాగతం పలుకుతూ శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సౌజన్యను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకుడు ప్రభాకరశర్మ రాంచంద్రం, తదితరులు పాల్గొన్నారు.





గాంధారి జీపీ ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న తహసీల్దార్ జానకి, మద్దెలచెరువు జీపీలో..

లింగంపేటలో..

లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని శెట్పల్లిసంగారెడ్డితో పాటు ఆయా గ్రామాల్లో శుక్రవారం ప్రత్యేకాధికారులు బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి, మోహిద్, బాబ్‌జానీ, అంజయ్య, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కార్యదర్శులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

చిన్నమల్లారెడ్డిలో..

కామారెడ్డి రూరల్ : సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం జీపీలకు ప్రత్యేకాధికారులను నియమించింది. ఇందులో భాగంగా మండలంలోని చిన్నమల్లారెడ్డి గ్రామానికి ఎంపీడీవో శంకర్‌నాయక్‌ను ప్రత్యేకాధికారిగా నియమించింది. ఈ మేరకు శుక్రవారం ఆయన జీపీ ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపట్టారు. సర్పంచ్ క్రిష్ణాజీగారి రత్నబాయి ఆనంద్‌రావులు పదవి బాధ్యతలను అప్పగించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మౌనిక, కారోబార్ శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శ్రీ సిద్ధరామేశ్వరనగర్‌లో..



శెట్పల్లి సంగారెడ్డిలో..



చిన్నమల్లారెడ్డిలో..

రక్తదాతలకు ఘన సన్మానం



షబ్బీర్‌అలీని సన్మానిస్తున్న బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యులు



అంగన్‌వాడీలతో మాట్లాడుతున్న షబ్బీర్ అలీ

కామారెడ్డి అర్బన్ : తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు 1950 యూనిట్ల రక్తం అందిస్తూ అత్యవసర రోగులకు 16 ఏళ్లుగా సేవచేయడం అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ అన్నారు. శుక్రవారం కామారెడ్డి రక్తదాతల సమూహం ప్రతినిధులు షబ్బీర్‌అలీని కలిసి సన్మానించగా షబ్బీర్‌అలీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రక్తదాతల సమూహం వ్యవస్థాపకుడు, ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, సమూహం అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్, ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్, ఉపాధ్యక్షుడు జమీల్ హైమద్, కిరణ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి టౌన్ : ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని జిల్లా అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు సురేష్, సీఐటీయూ కన్వీనర్ కె చంద్రశేఖర్ జిల్లా అధ్యక్షురాలు కల్పన ఉన్నారు.

ఎమ్మెల్యే కృషితోనే రోడ్డు పనులు



మద్నూర్(జుక్కల్) : నూతన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కృషితోనే మద్నూర్‌లో ప్రధాన రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభమయ్యాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిలు, రమేశ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం వారు మాట్లాడుతూ కొన్నేళ్లుగా మద్నూర్‌లోని రెండు కి.మీ మేర ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసమైందన్నారు. గ్రామస్తులు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యేట్లు చర్యలు తీసుకున్నారన్నారు. నాయకులు కుషాల్, శంకర్, రవి, సచిన్ పాల్గొన్నారు.

రిటైర్డ్ ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



బాన్సువాడ : రిటైర్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం బాన్సువాడలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డికి రిటైర్డ్ ఆర్టీసీ కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఆర్టీసీ కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ రిటైర్డ్ అయిన ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వ పింఛన్ లేనందున ఆసరా పింఛన్లు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. 2017, 2021 పేస్కేల్ ఇచ్చి వాటి ఎరియర్స్ చెల్లించే విధంగా చూడాలని కోరారు.

ఆలయాన్ని అభివృద్ధి చేసింది మేమే..

మాచారెడ్డి : మండలంలోని గజ్యానాయక్ తండా చౌరస్తాలోని వీర హనుమాన్ వేంకటేశ్వర ఆలయాన్ని మొత్తం తానే అభివృద్ధి చేశానని ఎంపీపీ నర్సింగరావు చెప్పుకోవడం తాను చేసిన తప్పును కప్పి పుచ్చుకోవడానికేనని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాచారెడ్డిలో మాట్లాడారు. ఆలయానికి స్థలం ఇచ్చింది మాచారెడ్డి వ్యక్తేననే విషయం మర్చి పోవద్దన్నారు. 50 ఏళ్లుగా అలయాన్ని తీర్చిదిద్దింది తామేనని ఆయన గుర్తు చేశారు. 2016 లో తాము అధికారంలో ఉండగానే ప్రహరీ నిర్మించామని అన్నారు. మీరు 25 ఏళ్లుగా ఏంపీపీగా ఉంటూ మాచారెడ్డి గ్రామంలో ఎలాంటి అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. గ్రామస్తులు భాస్కర్ గౌడ్, శ్రీనివాస్, రమేష్, బాల్ నర్సాగౌడ్, లింగం, రాజు, అశ్రఫ్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకుడు శ్యాంసుందర్ రెడ్డి

సంక్షిప్తం

పీహెచ్‌సీ సందర్శన

బాన్సువాడ : బీర్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో శిరీష సందర్శించారు. పీహెచ్‌సీలో సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వసతుల కల్పనపై ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామన్నారు. ఆమె వెంట వైద్య సిబ్బంది ఉన్నారు.

భవిత కేంద్రంలో ఫిజియోథెరపి శిబిరం

కామారెడ్డి రూరల్ : జిల్లా కేంద్రంలోని భవిత కేంద్రంలో శుక్రవారం ఫిజియోథెరపి శిబిరం నిర్వహించారు. మండలంలోని చిన్నమల్లారెడ్డిలోని బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన వినోద్ అనే (సీపీ) విద్యార్థికి ఎంఈవో ఎల్లయ్య చేతుల మీదుగా రోలేటర్ అనే పరికరాన్ని అందజేశారు. టీచర్లు సారిక, భక్తమాల, సీఆర్పీ చిరంజీవి తదితరులున్నారు.

పిట్లం(జుక్కల్) : మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో శుక్రవారం వికలాంగ విద్యార్థుల కోసం ఎంఈవో దేవిసింగ్ ఆధ్వర్యంలో ఫిజియోథెరపి క్యాంప్ ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు కమల్ కిషోర్, గంగాధర్ పాల్గొన్నారు.

నిజాంసాగర్‌లో..

నిజాంసాగర్(జుక్కల్): మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో శుక్రవారం అర్‌బీఎస్‌కే ఆ ధ్వర్యంలో ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న ప్రత్యేక అవసరాల విద్యార్థులకు వైద్యుడు అరుణ్‌కుమార్ వైద్య పరీక్షలు చేశారు.

పిట్లంలో నేత్ర వైద్యశిబిరం

పిట్లం(జుక్కల్): పిట్లం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం లయన్స్ క్లబ్ శాఖ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కిషన్, కోశాధికారి కాశిరెడ్డి, సభ్యులు శేకర్, లక్ష్మీనారాయణ, బాలు,రాజు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

లింగాయపల్లిలో ఎన్ఎస్ఎస్ శిబిరం

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జాతీయ సేవా పథకం శీతాకాల శిబిరం విద్యార్థులు కామారెడ్డి మండలం లింగాయపల్లిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం అధికారి జి చంద్రశేఖర్ తెలిపారు.

ఉత్తమ వైద్య సహాయకుడికి సన్మానం

బాన్సువాడ రూరల్ : మండలంలోని హన్మాజీపేట్ పశువుల ఆస్పత్రిలో వైద్య సహాయకునిగా పనిచేస్తున్న వెంకటేష్‌ను శుక్రవారం ఎస్‌జీఆర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సాయిబాబా, గణేష్, శివ, ప్రవీణ్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

బాన్సువాడ రూరల్ : పర్యావరణ పరిరక్షణను అందరు బాధ్యతగా భావించాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సిద్ధంశెట్టి రుక్మిణి అన్నారు. గ్రామస్తులతో కలిసి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

సర్పంచ్‌లకు సన్మానం

బాన్సువాడ రూరల్ : మండలంలోని హన్మాజీపేట్, కోనాపూర్, బోర్లం, తదితర గ్రామాల్లో గ్రామస్తులు మాజీ సర్పంచ్‌లైన బోనాల సుభాష్, వెంకటరమణరావు, సరళ శ్రీనివాస్ రెడ్డిలతో పాటు వార్డు సభ్యులను సన్మానించారు.

ఎయిడ్స్ వ్యాధిని తరిమికొట్టాలి

బాన్సువాడ రూరల్ : ఎయిడ్స్‌ను తరిమికొట్టాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యాదాగౌడ్ అన్నారు. దేశాయిపేట్‌లో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అధ్యాపకులు ఇక్బాల్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ల సేవలు మరువలేనివి..



బీర్కూర్ జీపీ మాజీ సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానిస్తున్న నాయకులు



సదాశివనగర్‌లో..



రామారెడ్డి మండలం గొల్లపల్లిలో..

సర్పంచ్‌ల పదవీకాలం ముగిసి ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభమైన సందర్భంగా నియోజకవర్గాల్లో మాజీ సర్పంచ్‌లను, వార్డు సభ్యులను నాయకులు సన్మానించారు. – సాక్షి నెట్‌వర్క్



లింగంపేట మండల కేంద్రంలో..



బెజుగం చెరువుతండాలో..



ఆత్మకూర్‌లో..



రాజంపేట మండలం పొందుర్తిలో..



తిప్పాపూర్‌లో..



క్యాసంపల్లిలో..



అడివి లింగాలలో..



తున్కిపల్లిలో..

బకాయిలు పక్కాగా వసూలు చేయాలి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలో ప్రస్తుతం రూ.15.20కోట్ల విద్యుత్ బకాయిలు పేరుకుపోయినట్లు ఎల్లారెడ్డి ట్రాన్స్‌కో డీఈఈ గణేశ్ తెలిపారు. విద్యుత్ బకాయిల వసూళ్ల కోసం ట్రాన్స్‌కో సిబ్బంది చేపట్టిన స్పెషల్‌డ్రైవ్‌ను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో సిబ్బందికి ఆయన పలుసూచనలు చేశారు. అనంతరం మాట్లాడారు. గతేడాది ఎల్లారెడ్డి డివిజన్‌లో 2.07కోట్ల విద్యుత్ బిల్లులు వసూలు కావాల్సి ఉండగా 1.63 కోట్లు వసూలయ్యాయన్నారు. గతేడాది ఎల్లారెడ్డి డివిజన్‌లో 78శాతం మాత్రమే విద్యుత్ బిల్లులు వసూలయ్యాయన్నారు. డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డి మండలంలో రూ.4.53కోట్లు, గాంధారి మండలంలో 4.82కోట్లు, లింగంపేట మండలంలో రూ.4.18కోట్లు, నాగిరెడ్డిపేట మండలంలో 1.67కోట్ల విద్యుత్ బిల్లులు పేరుకుపోయాయని ఆయన వివరించారు. బకాయి బిల్లు వసూళ్ల కోసం అన్ని మండలాల్లో స్పెషల్‌డ్రైవ్ కార్యక్రమాన్ని చేపడుతున్నటు చెప్పారు. స్పెషల్‌డ్రైవ్ ద్వారా బకాయి బిల్లులను వసూళ్లు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఏడీఈ సుదర్శన్‌రెడ్డి, ఏఈ మనోరంజన్, లైన్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న ట్రాన్స్‌కో డీఈఈ గణేశ్

రైస్‌మిల్ నిర్మాణాన్ని నిలిపేయాలి



కొనసాగుతున్న రైస్‌మిల్ నిర్మాణం

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని చిన్నదేమి శివారులో జరుగుతున్న పారాబాయిల్డ్ రైస్‌మిల్ పనులను నిలిపివేయాలని రైతులు కోరుతున్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ 48, 49 సర్వే నంబరులో ఆ రైస్‌మిల్‌ను నిర్మిస్తున్నారన్నారు. ఇక్కడ మైసమ్మ దేవాలయం, సిద్దేశ్వరాలయం, మొగులాల్ సాబ్ ఆలయాలు ఉన్నాయన్నారు. సోమారం రోడ్డు నుంచి మైసమ్మ ఆలయం వరకు ప్రైవేటు రోడ్డు ఉందన్నారు. ప్రతిరోజు ఈ దేవాలయాలకు భక్తులు వస్తు పోతుంటారన్నారు. ఈ రైస్‌మిల్ నిర్మించినట్లయితే భక్తులకు అనేక ఇబ్బందులెదురవుతాయన్నారు. జీపీ పర్మిషన్ లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. కలెక్టర్, తహసీల్దార్, జీపీ, పొల్యూషన్ కంట్రోల్ ఆఫీస్‌లో కూడా ఫిర్యాదు చేశామన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని రైతులు కోరుతున్నారు.

చెక్కుల అందజేత



దోమకొండ : మండల కేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. దోమకొండ మండలానికి చెందిన 12 మందికి, బీబీపేట మండలానికి చెందిన ముగ్గురికి ఆయన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు తీగల తిర్మల్‌గౌడ్, తహసీల్దార్ సంజయ్‌రావ్, ఎంపీడీవో చిన్నారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రేఖ లబ్ధిదారులు పాల్గొన్నారు.

యువత క్రీడలపై దృష్టి సారించాలి

బాన్సువాడ రూరల్ : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలపై దృష్టి సారించాలని ఇబ్రాహీంపేట్ ఎంపీటీసీ కళావతి హన్మాండ్లు అన్నారు. శుక్రవారం గ్రామంలో మాజీ సర్పంచ్ దివంగత ఉద్దెర గంగప్ప 5వ వర్ధంతి సందర్భంగా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కామారెడ్డి & ఎల్లారెడ్డి
96034 62494
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
బాన్సువాడ: యం. మధుసూధన్ : 9951027699
ఎల్లారెడ్డి: డి. యల్. ఎన్. గౌడ్ : 6300453108
కామారెడ్డి : కె. రాజు : 9949699861
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899